# వేమన పద్యాలు

## 1

వేమన యోగి ప్రజాకవి, అని బ్రౌన్‌దొర కనిబెట్టాడుట. వేమన అల్లిన ఆటవెందులు తేటగీతులూ సులభశైలిలో వుండడటమే గాక, హాస్యము, అజ్ఞానము చెప్పుట ఉంటాయని మెచ్చి, ప్రజలమధ్య వ్యాపించిన చాలా పద్యాలను సేకరించాడు దొరద

నేడు ప్రసిద్ధిపొందిన మరొక ప్రజాకవి, వేమనయోగి కవిత్వాన్ని మెచ్చి, వేమన ప్రతిభ చెప్పాడు,

వేమన తాను చెప్పదలచుకునది మూడు పంక్తులలో చెపుతాడు. నాలుగోపంక్తి మకుటం. విశ్వదాభిరామ వినుర వేమ అని వుంటుంది అలా చెప్పగలగటం అదొక సమర్థత మొదట రెండు నెగెటివ్‌లూ, సూక్తీవుంటాయి మూడవపంక్తిలో తాను చెప్పదలచిన సత్యం చెప్పేస్తాడు. అదీ ఆయన పద్ధతి అని వ్యాఖ్యానించాడు.

ఉప్పు కప్పురంబు అనే పద్యం యెలుకతోలు దెచ్చి యెంతగానుదికినా అనే పద్యం అలాయెన్నెనా ఉదహరించవచ్చు ఇలా చెప్పుకెళ్తున్నది ఇందిర లెక్చరరు ఆమె తెలుగులో పరిశోధనచేసి పిహెచ్‌డి కొత్తగా తెచ్చుకున్నది అవానింకా పదలక. సాహిత్యమే యెత్తుకుంటుంది మాట్లాడేప్పుడు,

గెట్ టు గెదరని పెట్టింది చంద్రావతి పలుగురు కలుసుకుని పిచ్చాపాటీ మాట్లాడుకోవాలని వుద్దేశం మావాడూ అంతే. ప్రజాకవి కాదుగానీ యిందిరాజీ అన్నిటికీ అడ్డుపడుతూ, అడ్డు చెపుతూ వ్యతిరేకంగా మాట్లాడు తారు ధైర్యం చేసి వాదించి

గెల్చిస్తే, నాకు ద్రోహబుద్ధి లేదు అని మొదలెట్టి అచాయెందుకు వ్యతిరేకిస్తారో చెప్పి పిట్టకథ చెప్పి రంజింపచేస్తారు మనం ఓహూ యిదా యిందలి సత్యమూ అని సరిపెట్టుకుని, మంచి వారేయీయన అనుకోవాలి, అని నవ్వింది.

వేమవతో పోల్చావే మీఅయన్నీ అంతగొప్పవ్యక్తియా? నీకెంతగర్వం అన్నది యిందిర,

గర్వంలవలేశమూ లేదు యిందిరాజీ వున్నమాట చెప్పానంతే.

యేదీ ఉదాహరణ పూర్వకంగా రెండువీలుంటే నాలుగు పిట్టకథలు మీఆయన చెప్పినవి చెప్పి పూర్వాపరాలు చెప్ప వింటాను.

వింటూంటే మోహం మొత్తచ్చు అవిశింటూ వినండి జంతికలు చేగోడీలు పెట్టెల్లోవుంచినవి ముందుకు నెట్టింది.

## 2

ఇవాళివన్నీ యెందుకు చేశావు చాలారుచిగా వున్నాయి. మీ మొహం వెలిగిపోతున్నదేం? జబితా బేగం అడిగింది ఆమె పాత పత్రికు కోసం వస్తుంది చదివిమళ్లా యిచ్చేస్తుంది తాను చందా కట్టదు,

అమె అలవాటు తెలుసుగనక చంద్రావతి పత్రికలు తీసి షెల్ఫులో పెట్టింది కిందటి నెలవి ఫెమినాలుక్, యింకా మంచి పత్రికలువాలుగు వుమన్, ఏరా వుమన్ అండ్ హూమ్, వుమన్ ప్హూమ్ అనేవితెచ్చి బల్ల మీదుంచింది.

ఇవాళ మా అమ్మాయి పుష్పవతి అయింది. అన్నది నిలబడే,

దానికంత సంతోష మెందుకూ?.

కేమాప్ యేజ్ అని ఇదే టామిర్‌నాడు అయితే కేరళ కర్ణాటక అయితే పండగచేసి పెద్దపూరేగింపు గూడా చేసేవారు వెనకటి రోజుల్లో దానికర్థం, అమ్మాయి చక్కగా వంట కొచ్చిన పైరులాగా వున్నది కావాల్సివారు మధ్యవర్తిద్వారా అడగచ్చు అని అర్థంలు అని నవ్వింది చంద్రావతి.

బోతా పొద్దూకవస్తున్నది ఈమాటు వచ్చేవప్పుడు ప్రెజెంట్ తెచ్చిస్తా మీ ఆచారప్రకారం పేరంటం చేసి మమల్ని పిలవ్వా అన్నది వాకిలివేపు వెళ్తూ సాగనంపాలని కూడా వస్తున చంద్రావతి అన్నది.

పిలవను అలాటి పిచ్చిపన్లుచేయద్దు అన్నారు,

అలిగి అలకపాన్పు నెక్కలేదూ.

యెక్కానోయీ ఆలకదీరుస్తు అన్నారు మాపిన్నివచ్చి నీచెల్లెలు యాడేరింది పండగచేయాలని అయిదు వందలు వడేసి పుకుచ్చు వెళ్ళింది. అడబ్బు తీర్చనేలేదు మాఅమ్మేమో నీచెల్లికి వయసొచ్చి అయిదేళ్లు దాటుతున్నది. సంబంధాలు చూడు యెవడో ఒకడికిచ్చేద్దాం గంతకు తగినబొంత అని నస పెట్టిందిగానీ యేబొంతా నచ్చక తిప్పేసింది. చివరికి బాగా భాగ్యవంతుల అబ్బాయినే జాబ్‌లోవున్నవాడినే వయసు తక్కువ వాడినే నిశ్చయించింది మా అమ్మ ఆపెళ్లి పైళవాని

కైన ఖర్చులు యింకావాయిదాల పద్ధతిమీద తీరుస్తున్నాను, అందుకని నువ్వూ అలాగే పూదరపెడుతూ నన్ను అప్పులపాలు చేస్తావని అన్నాను నాకు నిన్నేడిపించాలనిలేదు. నాటివెన్న వంటి మనసు అని ఓదార్చారు అని పకాపకనవ్వింది.

బబితా బేగం గూడా నవ్వుతూ గేటువేపునడిచింది. యెదురుగా లలితాదేవి వచ్చింది,

యేమిటిద్దరూ నవ్వుతున్నారు? యెప్పుడూ సీరియస్‌గా వుంటారేయిద్దరూ అన్నది చేతులోబుట్టాదానిమీద అందమైన రుమాలు.

నువ్వూరావాలి బేగంప్యారా అనిలాగింది మళ్లావచ్చి వరండాలో కుర్చీల్లో ఆసీనులైనారు.

యే ముందా బుట్టలో? అనడిగింది చంద్రావతి.

యేంలేదు నాగేయుం వారపత్రికలో పడింది, సంతోషం పట్టలేక, కొంచెం మిక్ళ్చరూ. గులామ్‌జామ్, చేసి తెచ్చాను. పార్టీచేసుకుందామ మీ అమ్మయెదీ?

మేడమీదున్నది.

పిలుచుకురావూ?

పిలుచుకురాదు అమ్మాయికేమాఫ్‌యేజ్.

ఇల్లంతా తిరగ నీయదు అనినవ్వింది బబిత,

చాలా సంతోషం చంద్రా అందుకే పండగలాగా చేసుకుందాము పైకి పోదామా.

చంద్రావతి లేచి దీపాలు వేసివచ్చింది.

వద్దు మా ఆయన సంగతి మీకు తెలుసుగా. మీఆయన ఆచారవ్యవహారం మన ఆచారాలన్నీ బంద్‌చేస్తున్నావే చంద్రావతీ యేదో కాకతాళీయంగా అన్నీ అమిరాయి ప్లేట్లూ గ్లాసులు తెచ్చుకుందామా అదీ తప్పేనా మానేసి గుప్పిళ్లతో బొక్కేసి, గుటుక్కున ఠింకు గుటగుటా తాగేద్దామా, అన్నాది లలితాదేవి

నవ్వుతూ వెళ్ళి అన్నీ తెచ్చి అమిర్చింది చంద్రావతి మంచి నీళ్లగాజు కూజా ఐస్‌వాటర్‌తో నిండినది తెచ్చి వుంచింది

ఈ ప్లేటు మీఅమ్మాయికి ఇన్‌స్టెంట్‌జిలేబీ యిన్‌స్టెంట్ జామున్ తీపితినిపించాలి యిచ్చెరా అన్నది లలితాదేవి.

మిక్చర్లో చాలాకలిపారే. వింతపడింది బేగం.

అన్నీ ఓరోజే చేయలేదు రోజుకో ఐటమ్ చేసి వుంచి, చివరికి వేరుశనగ, జీడిపప్పు. వేయించిన కరివేపాకూ కలిపాను

చంద్రావతి వచ్చి కూచుని తన ప్లేటు అందుకున్నది. చాలారుగా వున్నాది మిక్చర్.

విమలాదేవి సబార్డినేట్ జడ్జీగారి భార్య గూడావచ్చింది యేదోపార్టీ చేసుకుంటున్నట్టున్నారే నన్ను పిలవలేదం ఫోస్ చేయొచ్చనే నేనే ద్రోహం చేశానూ నేను తెచ్చా ఐటమ్స్ నన్ను పిలవకపోయినా వచ్చాను సమయానికి.

ఇలా కూచోండి రండి ఇవాళ అనుకోకుండానే పేరంటం కూడా చేస్తున్నాము అని ఆహ్వానించింది చంద్రావతి. వీళ్లమ్మాయి మూలకూచున్నది. నాగేయం పత్రికలోపడింది.

అదీ పండగకి కారణం గెట్టుగెదరన్నమాట మీనంగతేమిటి? లలితాదేనవ్వింది.

కూచుని తల వంచుకు నవ్వింది విమలాదేవి తాను తెచ్చి నవి మూతలు తీసి బల్లమీదుంచింది. ప్లేటు యిస్తే అందు కున్నది,

బేగం నవ్వింది. ఆసిగ్గేమిటి? కా రీ యి ంగ్? యెన్నో మంత్ మీవాళ్లు రాలేదు?

ఇంకా మావాళ్లకు తెలియజేయలేదు.

పండు తాంబూలం బ్లౌజ్ పీసెస్ అయిదు పసుపుకుంకుమ పెద్దజాజిపూలదండ పెద్దది తెచ్చాను అన్నాది తింటూ.

ఆహా!హా! అన్నీ అమిరాయి వీళ్లమ్మాయికి వయసొచ్చిం దని పేరంటం పండగా కలిపి జరుపుతున్నాము చాలా నిరాశ పడ్డావే విమలాదేవీ, గృహిణివై పుష్కరం దాటినా యేమీ లేదని బాధపడేదానివి. నీకోరిక తీరింది జేసినెలల్లో యిస్తారు పసుపు కుంకుమ.

యేదీ యింకా రెండే రూఢిగా డాక్టరమ్మ చెప్పాక మనిషిని పంపుదాము అన్నారు మాయజమాని. అందుకని నేను వ్రాయలేదు చంద్రావతే సింవతీ చూపుతూ బాగాపోత్నా హమిస్తే రెగ్యులర్‌గా యోగాక్లాసెస్‌కి గీతాక్లాసెస్‌కి వెళ్లాను యోగా సెంటర్ దగ్గరే గీతాపారాయణ చంద్రావతే నేర్పింది,

అమ్మో చంద్రావతీ! వింతే ఇంటియజమాని లెగెటి విజంతో బాధపడుతూ గుట్టులాగలేదూ? గుచ్చి గుచ్చి అడగ లేదూ నీవేమనయోగి.

వేమన చూశాడు నిలేసి అడిగాడు యెవరు రెగ్యులర్‌గా వచ్చి యేదో చెప్పించుకుంటున్నారు పురాణం శ్రవణం చేస్తున్నావా? అన్నారు అవును స్వయంపాకమిస్తున్నారు? శ్రవణం చేసేవారు నాతిండిఖర్చు తగ్గిస్తున్నా అన్నాను దానికి నవ్వేశాడు వేమన పూరికేనవ్వుతూ అడిగినాకోపమే అట్లాస్క్రిప్ట్స్ పారాయణచేయటం పిల్లలకి నేర్పకు మా అలా నేర్పి, పూజా విధానం జపతపాదులు అలవాటు చేసింది ఆవిడ పెంపకంలో మనవలకి చదువే అబ్బలేదు? ఆమె అలవాటు చేసినవే వచ్చాయి. అంటూనే వేమని అల్మరకెలికి పాతగీత పుస్తకం తీసిగేటవలకి గిరవాటేశారు నాదికాదండీ అది ట్యూటర్ శేఖరంగారు సాంఖికశాస్త్రం చెప్పటానికి వస్తున్నారే ఆయనది పేరున్నది దానిమీద అని ఓదారి గేటవతలకి విసిరేసిన బుక్ తెచ్చి భద్రంచేశా అదీచూశాడు వేమన ఆయనబుక్ ఆయన కిచ్చేయ్ పిల్లలుదాన్ని పారాయణచేస్తూ దేవుడేపాసుచేస్తాడని చదవటం మానేస్తారు కష్టపడి చదివిపాసుకావాలి నాకు ద్వేషము లేదు యీసూలేదు అసూయా లేదు! అనివెళ్ళిపోయాడు వేమన అన్నది చంద్రావతి.

సెకండ్ మంత్‌కే యింతమెరుపూ అందమూలునచ్చాయి విమలాదేవీ జాగర్తగా వుండి డాక్టరమ్మని కన్సల్ట్‌చేస్తూవుండాలి లేట్‌నా ప్రెగ్నెన్సీ వచ్చిందిగదూ. అని లేచి పూలదండ కత్తిరించి విమలాదేవి తలలో జడమీదిగా పెట్టింది బేగం ఈదండ

మీఅమ్మాయిక్కిరండి అరటిపండు తినమని యివ్వండి బీడా నములమనండి అని అందించింది.

కడుపుతో వుంటే కాకి గూడా అందంగా వుంటుందిట అన్నాది బీనాదేవి మెల్లిగా యెవరూ గమనిలచకుండా వచ్చి కూర్చిలోకు చున్నాది.

అందరూ నవ్వారు.

అంత మెల్లిగా చప్పుడుకాకుండా యెలావచ్చారూ బీనా దేవి? పిల్లిపాదాలకున్నట్టు అడుగున దిళ్ళున్నాయా?

నీకులేదూ దురుసునోరూ? అదేం సామెత చిలకల్లే వున్నామెను కాకితో పోలుస్తావా? మోటుమాటలు నిన్ననే పోల్చినా? అలా అని చంద్రావతిని చూసి. చంద్రా! వేమన గారు బావున్నారా? ఆయనాయిలాగే మాట్లాడుతారు డియమ్ ఓగా వచ్చిన సావిత్రీదేవిని ద్రౌపదితో పోల్చారు ఆవిడతిప్పి కొట్టింది మీరులేరూ కర్ణుడల్లే అన్నది అలావాదులాడేవారికి లోపల అభిమానముంటుంది డియమ్ఓని పెళ్ళాడరాదండీ మీ మీ మీద మనసు పడుతున్నది ద్రౌపదీదేవి కర్ణుగూడా భర్త అయితే అని మనసులో అనుకునేద దానికి వేమనగారు తిప్పి కొట్టారు.

నాకంత శక్తిమంతురాల్ని పెద్ద ఉద్యోగి అక్కర్లేదు. నేనింత కన్న గొప్పనారిసె చూశాన నేనూరికేహాస్యానికన్నాను మీరన్నీ పెళ్ళితో ముడిపెడతారే పైకి వేమనేగాని లోపల నియంతే అన్నీతను చెప్పినాకే చేయాలి అన్నది లలిత.

అదీ నిజమే బ్రైడ్‌లైట్, పోస్టుమాన్ అడిగి తీసుకున్నాడు వేమనగారా సమయానికి ఆఫీస్‌నించివచ్చారు, పోస్టుమాన్ వెళ్లిపోయాడు.

ఆపోస్టుమాన్ ప్రామిస్ ప్రామిన్ని అవమానించావే పాత లైట్ యివ్వరాదు. అన్నారు,

నేనివ్వలేదండీ ఇల్లు శుభ్రం చేసి, పాత సామాను వదిలించుకుందామని వరండాలో గోడవారగా పెట్టాను ఆసమయానికి ఉత్తరాలివ్వటానికి వచ్చిన పోస్టుమాన్ దానిని తీసుకుంటున్నా నండీ అని పట్టుకున్నాడు మీరు వచ్చి చూశారు. యెక్కడవమానం జరిగింది? అని జవాబిచ్చాను,

అన్నిటికీ అరుస్తూయెదురు చెప్తావేం ఇవ్వగూడదన్నావంతే ఆయనే తీసుకుంటే లాక్కోమనలేదు నీ తెలివీ నువ్వూ. అని లోపలికెళ్లారు వేమన,

అందరూ నవ్వారు.

పోతాంచంద్రా? యెలాగె తెనెం వేమనగార్ని యెదిరించావు పేరంటం జరుపుకోవటం గూడా యెదిరించటంలో భాగమే అని పండు తాంబూలం పంచింది లలితాదేవి

లాడి